హర హర శంకర ఓం జయ జయ శంకర








శ్రీ-వేదవ్యాసాయ నమః

## శ్రీమద్-ఆద్య-శంకర-భగవత్పాద-పరంపరాగత-
## మూలామ్నాయ-సర్వజ్ఞ-పీఠమ్
## శ్రీ-కాంచీ-కామకోటి-పీఠమ్
## జగద్గురు-శ్రీ-శంకరాచార్య-స్వామి-శ్రీమఠ-సంస్థానమ్

# భీష్మ-తర్పణమ్

౨౦౨౬ విశ్వావసుః మకరః ౧౩ మాఘ-శుక్ల-అష్టమీ

**26.01.2026**

భీష్ములవారు ఆజన్మ అస్ఖలిత బ్రహ్మచారి. తండ్రి సుఖం కోసం తన సుఖాన్ని త్యాగంచేసిన మహాత్ముడు. తనకున్న ఇచ్ఛామృత్యుశక్తి ద్వారా ఉత్తరాయణ మాఘశుక్లాష్టమి దాకా ప్రాణాలునిలుపుకొని, ఈ శుభతిథినాడు దేహత్యాగము చేసిన మహావైరాగ్యసంపన్నుడు. బ్రహ్మచర్యవ్రతము వలన భీష్మునికి సంతానములేనందున, ఆ మహనీయునికి మాఘశుక్లాష్టమి నందు తర్పణ-అర్ఘ్యప్రదానములు ఇచ్చుట మన భారతీయుల కర్తవ్యము. లౌగాక్షి స్మృతి ప్రకారము ఇట్లా విధిగా తర్పణాదులు ఇచ్చిన పుణ్యము వెయ్యి విప్రోత్తములకు అన్నదానము చేసిన పుణ్యముతో సమానము.

అష్టమీ-దివసే చైవ భీష్మ-తర్పణమాచరేత్|
దద్యాత్ ప్రదద్యాద్ భీష్మాయ తర్పణం ప్రతివత్సరమ్||

తేన తర్పణ-మాత్రేణ సహస్ర-ద్విజ-భోజనే|
యత్ ఫలం కథితం సద్భిస్తదవాప్నోత్యసంశయః||

శుక్లాష్టమ్యాం తు మాఘస్య దద్యాద్ భీష్మాయ యో జలమ్|
సంవత్సర-కృతం పాపం తత్-క్షణాదేవ నశ్యతి||


వేద-ధర్మ-శాస్త్ర-పరిపాలన-సభా
9884655618 8072613857 vdspsabha@gmail.com vdspsabha.org

బ్రాహ్మణాద్యాశ్చ యే వర్ణాః దద్యుర్భీష్మాయ నో జలమ్।
సంవత్సర-కృతం తేషాం పుణ్యం నశ్యతి సత్తమ॥

ఇట్లు మాఘశుక్లాష్టమినాడు భీష్ములవారికి విధిగా తర్పణాదులు ఇవ్వని వాడు తాను ఆ సంవత్సరములో చేసుకున్న పుణ్యమంతా పోగోట్టుకున్నవాడు అవుతాడు అని పద్మపురాణపు హెచ్చరిక. కాబట్టి భీష్మతర్పము తప్పనిసరి అయిన కర్తవ్యము.

ప్రాతఃకాల నిత్యకర్మానుష్ఠానము అయిన తరువాత ఈ తర్పణవిధిని అనుసరించవలెను.

ఆచమనమ్। శుక్లాంబరధరం + శాంతయే। ప్రాణాయామః।

మమోపాత్త-సమస్త-దురిత-క్షయ-ద్వారా శ్రీ-పరమేశ్వరప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే అద్య బ్రహ్మణః ద్వితీయ-పరార్ధే శ్వేతవరాహ-కల్పే వైవస్వత-మన్వంతరే అష్టావింశతితమే కలి-యుగే ప్రథమే పాదే జంబూ-ద్వీపే భారత-వర్షే భరతఖండే మేరోః దక్షిణే పార్శ్వే అస్మిన్ వర్తమానే వ్యావహారికాణాం ప్రభవాదీనాం షష్ట్యాః సంవత్సరాణాం మధ్యే
**విశ్వావసు**-నామ-సంవత్సరే **ఉత్తరాయణే** **హేమంత**-ఋతౌ **మకర**-**మాఘ**-మాసే **శుక్ల**-పక్షే **అష్టమ్యాం** శుభతిథౌ **ఇందు**వాసరయుక్తాయామ్ **అశ్వినీ**-నక్షత్ర (౧౨:౩౧)యుక్తాయాం **సాధ్య**-యోగ (౦౮:౦౮; **శుభ**-యోగ)యుక్తాయాం **భద్రా**-కరణ (౧౦:౧౭; **బవ**-కరణ)-యుక్తాయామ్ ఏవం-గుణ-విశేషణ-విశిష్టాయామ్ అస్యామ్ **అష్టమ్యాం**
శుభ-తిథౌ శ్రీ-పరమేశ్వర-ప్రీత్యర్థం భీష్మాష్టమీ-పుణ్య-కాలే భీష్మ-తర్పణం భీష్మ-అర్ఘ్య-ప్రదానం చ కరిష్యే।

**జీవత్-పితాఽపి కుర్వీత తర్పణం యమ-భీష్మయోః**

(తండ్రి బ్రతికి ఉన్నవారు కూడా యమ-భీష్మ తర్పణాదులు ఇచ్చుట కర్తవ్యము.)

తండ్రి బ్రతికి ఉన్నవారు కూడా యమ-భీష్మ తర్పణాదులు ఇచ్చుట కర్తవ్యము. ఇట్టివారు బ్రహయజ్ఞ పితృతర్పణ విధానమును అనుసరించి, యజ్ఞోపవీతమును ఎడమ బొటనవ్రేలుకి చుట్టుకొని, పితృతీర్థముగా నీటితో జలతర్పణము చేయవలెను. తండ్రి కాలంచేసినవారు యజ్ఞోపవీతమును అపసవ్యముగా ఎడమచేతిలోకి వేసుకొని పితృతీర్థముగా నీటితో మరియు నల్లనువ్వులతో తిలతర్పణము ఇవ్వవలెను.

ఉదక-దాన-మంత్రః— **(ప్రాచీనావీతీ)**

వైయాఘ్రపాద-గోత్రాయ సాంకృత్య-ప్రవరాయ చ।
గంగా-పుత్రాయ భీష్మాయ ప్రదాస్యేఽహం తిలోదకమ్।
అపుత్రాయ దదామ్యేతత్ సలిలం భీష్మ-వర్మణే॥

భీష్మం తర్పయామి। భీష్మం తర్పయామి। భీష్మం తర్పయామి।

ఈ క్రింది మంత్రములతో ముమ్మార్లు అర్ఘ్యప్రదానము చేయవలెను. ఈ సందర్భములో సంధ్యావందన అర్ఘ్యప్రదాన రీతినే అనుసరించవలెను.

**(ఉపవీతీ)**

సత్య-వ్రతాయ శుచయే గాంగేయాయ మహాత్మనే|
అర్ఘ్యం దదామి భీష్మాయ సోమ-వంశోద్భవాయ చ||

భీష్మాయ నమః ఇదమర్ఘ్యమ్। భీష్మాయ నమః ఇదమర్ఘ్యమ్। భీష్మాయ నమః ఇదమర్ఘ్యమ్।

వసూనామవతారాయ శంతనోరాత్మజాయ చ|
అర్ఘ్యం దదామి భీష్మాయ ఆ-జన్మ-బ్రహ్మచారిణే||

భీష్మాయ నమః ఇదమర్ఘ్యమ్। భీష్మాయ నమః ఇదమర్ఘ్యమ్। భీష్మాయ నమః ఇదమర్ఘ్యమ్।

## ప్రార్థనా

భీష్మః శాంతనవో వీరః సత్య-వాదీ జితేంద్రియః|
ఆభిరద్భిరవాప్నోతు పుత్ర-పౌత్రోచితాః క్రియాః||

ఈ శ్లోకముతో భీష్మప్రార్థన చేయవలెను.

కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాఽఽత్మనా వా ప్రకృతేః స్వభావాత్|
కరోమి యద్యత్ సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి||

అనేన మయా కృతేన భీష్మాష్టమీ-పుణ్య-కాలే భీష్మ-తర్పణేన భీష్మ-అర్ఘ్య-ప్రదానేన చ పరమాత్మా సుప్రీతః సుప్రసన్నో వరదో భవతు॥